# Conference on eye donation held at AIIMS

## నేత్రదానంతో ఇతరుల జీవితంలో వెలుగు



నేత్రదానంపై ఎయిమ్స్ ఆవరణలో ర్యాలీ నిర్వహించిన ఎయిమ్స్ డాక్టర్లు, విద్యార్థులు

బీబీనగర్, ఆగస్టు 30 : నేత్రదానంతో ఇతరుల జీవితంలో వెలుగులు నింపొచ్చని ఎయిమ్స్ డైరెక్టర్ డా.అహంతేం సాంటా సింగ్ అన్నారు. శనివారం మండల పరిధిలో బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆప్తమాలజీ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం లక్షకుపైగా కార్నియల్ మార్పిడి అవసరం ఉన్నప్పటికీ కేవలం సుమారు 25,000 మాత్రమే జరుగుతున్నాయని, నేత్రదానం అత్యవసరమని పేర్కొన్నారు. ఒక కార్నియా ఇద్దరికి చూపుని పునరుద్ధరించగలదని, నేత్రదానం జీవితాలను మార్చగలదని వివరించారు. అవగాహన కార్యక్రమంతో పాటు రంగోలి పోటీ, పోస్టర్ పోటీలు నిర్వహించారు.

సాక్షి

# నేత్రదానంతో మరొకరికి చూపు

**బీబీనగర్:** నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో శనివారం నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వార్డులను సందర్శించి నేత్రదానం ఆవశ్యతను రోగులకు తెలియజేయడంతో పాటు నేత్రదానంపై అపోహలను తొలగించారు. నేత్రదానం చేయడం ద్వారా ఒక మనిషి మరణించినా మరొకరి ద్వారా లోకాన్ని చూడవచ్చని వైద్యులు పేర్కొన్నారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ప్రొస్థెటిక్, ఆర్థోటిక్ సేవలకు సంబంధించి విద్యార్థులకు శిక్షణ, పరిశోధనలపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అహంతెమ్ శాంతాసింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ ఆరోరా, డీన్ నితిన్ అశోక్‌జాన్, డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ మహేశ్వర్‌లక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎయిమ్స్‌లో జరిగిన నేత్రదాన పక్షోత్సవాల్లో పాల్గొన్న వైద్యులు, విద్యార్థులు